సామాజిక సేవలకు నాగరాజు హామీ

విశాలాంధ్ర-పులివెందుల: తాము చేపట్టిన సామాజిక సేవలకు కడప వైద్యఆరోగ్య అధికారి నాగరాజు హామీనిచ్చినట్లు స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. న్యూఇయర్ పురస్కరించుకుని కడప డిఎమ్‌హెచ్ఓ కార్యాలయంలో ఉన్న నాగరాజును రాజు కలుసుకని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ శ్రేయస్సు కోసం తాము అందిస్తున్న విశిష్ట సేవలకు మరింత సహకారం అందించాలని నాగరాజును కోరామన్నారు. ఇందుకు నాగరాజు సానుకూలంగా స్పందించారని రాజు తెలిపారు నెహ్రూ యువకేంద్ర కార్యాలఅయంలో యువ అధికారి మణికంఠను కూడా కలుసుకుని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఎప్పటిలాగే ఇది వరకు అందించిన సహకారం తరహాలోనే ముమ్ముందు కూడా పులివెందుల యువతకు సూర్తినిచ్చే విధంగా తోడ్పాటు అందించాలని కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందిస్తాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేస్తామని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మల్లెపల్లె పంచాయతీలోని సచివాలయం పరిధిలో నూతన పెన్షన్లను ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంగారి మఠం మండలంలో 468 పెన్షన్లు ఉన్నాయని, అదనంగా కొత్త పెన్షన్లు 160మంజూరు అయ్యాయన్నారు. అందులో భాగంగానే పంచాయతీకి 18పెన్షన్లు మంజూరు అయ్యాయని అన్నారు. వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పెన్షన్లకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తుందని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా వారు చెప్పిన వారికి మాత్రమే పధకాలు అందించేదని అన్నారు. తమ ప్రభుత్వం కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పధకాలు అందిస్తున్నామని అన్నారు. 50ఇళ్లకు ఒక వాలంటీర్‌ను పెట్టి ప్రభుత్వ పధఖాలను నేరుగా లబ్ధిదారులకు అందిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించి మరో అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వీరనారాయణ రెడ్డి, జడ్పీటీసీ ముత్యాల రామగోవిందారెడ్డి, సర్పంచ్ భర్త నారాయణ యాదవ్, ఉప సర్పంచ్ కొండారెడ్డి, ఎంపీటీసీలు, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు రత్నకుమార్ యాదవ్, వైకాపా నాయకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయండి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మాకు న్యాయం చేయమని అడగను వచ్చిన మా ఊరి పెద్దమనిషి నీ పోలీస్ అధికారి దౌర్జన్యంగా మాట్లాడి బెదిరించడం తగదని మీరే న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి వినతి పత్రం సమర్పించామని బైరారపు చెన్నయ్య తెలిపారు. మంగళవారం స్థానిక వైయస్సార్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాజీపేట మండలం బుడ్డాయి పల్లె గ్రామం ఎస్సి మాల కులానికి చెందినవాడు అన్నారు మా గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 94/10 ఏ లో ఎకరా పొలం ఉన్నదన్నారు. ఈ పొలం కు సంబంధించిన డీకేటి పట్టా పాస్ బుక్కు వన్ బి నమూనా అగ్రిమెంట్ పేపర్లు ఖాజీపేట ఎస్సై తీసుకొని రమ్మని ఆదేశించగా ఆయనకు ఇచ్చాను అన్నారు ఇప్పటికీ దాదాపు 20 రోజులు గడిచిన మా పేపర్లో మాకు తిరిగి ఇవ్వడం లేదన్నారు. అందుకుగాను మా ఊరి పెద్దమనిషి అయిన వెంకటేశ్వర్ రెడ్డిని మా పక్షాన మాట్లాడేందుకు మా వెంట తీసుకొని పోయానన్నారు. ఆ సమయంలో సిఐ మా పెద్దమనిషి అయిన వెంకటేశ్వర్ రెడ్డిని దురుసుగా మాట్లాడి దౌర్జన్యంగా లోపల కూర్చోబెట్టారన్నారు.మాపై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని అలాగే మా పొలం సమస్యపై పరిష్కారం చూపించాలని ఉన్నత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వి. ఓబయ్య, కే. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శభాష్..పోలీస్

విశాలాంధ్ర-జమ్మలమడుగు : గత నెల 31న శనివారం మోర గుడి గ్రామానికి చంద్రశేఖర్ కుటుంబంతో కలిసి నూతన సంవత్సర సందర్భంగా షాపింగ్ చేసేందుకు జమ్మలమడుగు పట్టణానికి వచ్చారు. ఈ క్రమంలో చెందిన రూ.5 లక్షల విలువైన బంగారు ఆభరణాలున్న బ్యాగ్ ను పోగొట్టుకున్నారు. పట్టణంలో ఎంత వెతికినా ఫలితం లేకుండాపోవడంతో జమ్మలమడుగు అర్బన్ సి.ఐ యు.సదాశివయ్యను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. తక్షణం స్పందించిన అర్బన్ సి.ఐ సదాశివయ్య, ఎస్.ఐ సుబ్బారావు, కానిస్టేబుళ్లు మధుసూదన్ రెడ్డి, ఈశ్వరయ్యలతో రంగంలోకి దిగి పట్టణంలో అణువణువునా గాలించారు. సి.సి కెమెరాలను పరిశీలించారు. జ్యూవెలరీ అసోసియేషన్ వారిని అప్రమత్తం చేశారు. వారి సహకారంతో బంగారు ఆభరణాలున్న బ్యాగ్ ను వెదికి బాధితుడు చంద్రశేఖర్ కు అందచేసి జమ్మలమడుగు అర్బన్ సి.ఐ సదాశివయ్య, ఎస్.ఐ సుబ్బారావు, సిబ్బంది శెభాష్..పోలీస్ అంటూ ప్రజల మన్ననలందుకున్నారు. కాగా తక్షణం స్పందించి రూ. 5 లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఉన్న బ్యాగును బాధితులకు అందచేసేందుకు శ్రమించిన అర్బన్ సి.ఐ సదాశివయ్య, ఎస్.ఐ సుబ్బారావు, కానిస్టేబుళు మధుసూదన్ రెడ్డి, ఈశ్వరయ్యలను జిల్లా ఎస్పీ అభినందించారు.

తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్ర బాయి పూలే

విశాలాంధ్ర-సిద్దవటం : సావిత్రిబాయి పూలే భారతీయ సంఘసంస్కర్త, భారతీయ మొదటి ఉపాధ్యాయిని మరియు రచయిత్రి అని మండల విద్యాశాఖాధికారి శంకరయ్య, జన విజ్ఞాన వేదిక కడప జిల్లా కోశాధికారి సమీర్ బాషలు తెలిపారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 11వ పటాలములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రి బాయి పూలే' జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, రాజమ్మ,పరమేశ్వరీ, జయశ్రీ, సుదర్శన్, రజనీ, పరిమిళ, లక్ష్మీభవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

అవ్వా తాతల ముఖంలో చిరునవ్వులే ధ్యేయం

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్ బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అవ్వ తాతల ముఖంలో చిరునవ్వులే ధ్యేయంగా ముందుకెళన్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌భాష అన్నారు. సోమవారం స్థానిక 11వ డివిజన్ పరిధి మృత్యుంజయ కుంట శివాలయం వద్ద కార్పొరేటర్ కే శ్రీ లలిత, ఇంచార్జ్ కే విజయభాస్కర్ వర్మ, 27 వ డివిజన్ పరిధి గౌస్ నగర్ అమీర్ హాల్ వద్ద కార్పొరేటర్ జహీర్, 37 వ డివిజన్ పరిధి అగాడి వీడి లో కార్పొరేటర్ సమ్మెట వాణి, ఇంచార్జ్ బసవరాజు, 40వ డివిజన్ పరిధి బిల్టప్ వద్ద కార్పొరేటర్ బాల స్వామి రెడ్డి ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో వైయస్సార్ పింఛన్ కానుకను లబ్ధిదారులకు ఉప ముఖ్యమంత్రి మీదుగా పెన్షన్ పంపిణీ చేశారు.సందర్భంగా ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రజలందరికీ మాట ఇచ్చారో రాష్ట్రంలో ఉండే అవ్వతాతలకు, వితంతువులకు, వికలాంగులకందరికి కూడా ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు అనుగుణంగా రూ.3 వేలకు పెన్షన్ మొత్తాన్ని పెంచుకుంటూ పోతామని నూతన సంవత్సర శుభాకాంక్షలతో రూ.2500లు ఇస్తున్న పెన్షన్ను రూ. 250లు పెంచి రూ.2750లు కు పెంచి రాష్ట్రవ్యాప్తంగా 62 లక్షలకు పైబడి అవ్వా తాతలందరికీ ఇవ్వడం జరుగుతోందని అన్నారు. అపోహలకు తావివ్వరాదని, భయందోళనలకు గురికాకూడదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పేన్షన్ అందే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కడప మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, 11వ డివిజన్ కార్పొరేటర్ కే శ్రీ లలిత, ఇంచార్జ్ కే విజయభాస్కర్ వర్మ, 27 వ డివిజన్ కార్పొరేటర్ జహీర్, 37 వ డివిజన్ కార్పొరేటర్ సమ్మెట వాణి, ఇంచార్జ్ బసవరాజు, 40వ డివిజన్ కార్పొరేటర్ బాల స్వామి రెడ్డి,30వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు నారపు రెడ్డి సుబ్బారెడ్డి, ఆర్ఎస్ఐ తోటకృష్ణ, మరియమ్మ, జహీర్, సచివాలయ సెకరెటరీలు, కన్వీనర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రదాత సావిత్రి బాయి పూలే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బలహీన వర్గాల విద్యా ప్రదాత సావిత్రి బాయి పూలే అని సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం సావిత్రి బాయి పూలే 192వ జయంతి సంధర్భంగా కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే మహిళా లోకానికి ఆదర్శం అన్నారు. ఆరోజు పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారికి అందవలసిన విద్యలో ఇంకా అసమానతలు పోలేదు పూలే దంపతులు కోరుకునేటట్టుగా అందరికి విద్య అందాలంటే మనమందరం కలిసికట్టుగా గొంతు ఎత్తాల్సిన అవసరం ఎంతగానో ఉందని, విద్యార్థినులు ఆధునిక భారతదేశ చరిత్రలో అయినటు వంటి సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. భర్త మహాత్మా జ్యోతిరావు పూలే నుండి విద్య నేర్చుకొని ఎన్నో ఆటంకాలు, అవరోధాలు, హత్య ప్రయత్నాలు చేసినప్పటికి వెనుకడుగు వేయకుండా స్త్రీలు విద్యాభివృద్ధికి కృషి చేసిన విద్యాక్రాంతి రేఖ సావిత్రి బాయి పూలే అన్నారు. 1831 జనవరి 3వ తేదిన దక్షిణ మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నాయాగాల్‌ని అనే చిన్న పల్లెటూరిలో పూలే జన్మించారని అన్నారు. నేటి మహిళా లోకం సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా అధ్యక్షులు మాదాసు మురళీ, సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం పట్టణ కార్యదర్శి రామచంద్రారాజు, విశ్వనాథ్, నాగేష్, రామయ్య, గౌస్, శ్రీనివాసులు, సుబ్బరాజు, చల్లారవి, ప్రసాద్, ఏసునాథరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శ్రీను, రమణ, మల్లికార్జున్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం జగన్

విశాలాంధ్ర-జమ్మలమడుగు : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జమ్మల మడుగు మండలంలోని గూడెం చెరువు గ్రామంలో జమ్మల మడుగు శాసన సభ్యులు డాక్టర్ ములె సుధీర్ రెడ్డి మంగళవారం పర్యటించారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసమే అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాల నీలో రోడ్డు, డ్రైనేజీలు ఏర్పాటుచేయాలని అప్పుడు ప్పుడు తాగునీటి సమస్య ఏర్పడుతున్నదని వివరిం చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజీవనగర్ కాలనీలో రానున్న రోజుల్లో మౌళిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. తాగునీటి సమస్య ఉన్నకాలనీలో వెంటనే అధికా రులు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. గుంటూరులో చంద్రన్న కానుకలు ఇస్తామని చెప్పి చిన్న సందుల్లో బహిరంగ సమా వేశాలు పెట్టి ప్రజల మరణానికి కారణమయ్యారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో గూడెం చెరువు సర్పంచ్ మజ్జారి నాగేశ్వరి, వైఎస్ఆర్సిపి నాయకులు మల్కి రెడ్డి హనుమంతు రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, శివారెడ్డి, బాలగుర్రప్ప, మహేశ్వర రెడ్డి, ఆంజనేయులు,సంజీవ రాయుడు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రి పురం పంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన 28 మందికి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామమోహన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అవ్వ తాతల పెన్షన్ వయస్సు 65 సంవత్సరాలు ప్రామాణికం, అలాగే భూమి 5 ఎకరాలు ఉంటేనే రైతులకు పెన్షన్ మంజూరు అయ్యేవి అవి కూడా జన్మభూమి కమిటీ ల ద్వారా మంజూరు చేసేవారన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత పెన్షన్ వయసు 65 సంవత్సరాలనుండి వయస్సు 60 సంవత్సరాలకే తగ్గించారన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ పింఛన్లు అందజేస్తున్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జి మల్లికార్జున రెడ్డి సర్పంచ్ పి రామమోహన్ ఎంపీడీఓ జి. కృష్ణమూర్తి పంచాయతీ కార్యదర్శి హరి కిషోర్ వెలుగు ఏపీఎం మంజునాథ, సచివాలయ సిబ్బంది, లబ్ది దారులు పాల్గొన్నారు

మల్లెపల్లె సమస్యలపై ఎమ్మెల్యే చర్చిస్తున్న సర్పంచ్

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం: మండలంలోని మల్లెపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామాలలోని రైతుల సమస్యలు, పాఠశాల విధ్యార్థి సమస్యలు, మద్యంపై మల్లెపల్లె సర్పంచ్ చిలమల లక్ష్మిదేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు నారాయణ యాదవ్‌లు మల్లెపల్లె సమస్యలపై ఎమ్మెల్యే రఘు రామిరెడ్డితో చర్చించారు. అదేవిధంగా పంచా యతీలో పెండింగ్‌లో ఉన్న పనులను దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ సమస్యలన్ని పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మద్యం షాపులపై ఎస్ఐ విద్యాసాగర్‌తో చర్చించారు. పంచాయతీలోని పెండింగ్ సమస్యలను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం కొన్ని సమస్య లపై ఆ శాఖల అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వీర నారాయణ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు ముత్యాలరామగోవిందారెడ్డి పాల్గొన్నారు.

మహిళలకు సావిత్రి బాయి పూలే జీవితం ఆదర్శం

విశాలాంధ్ర-కడప రూరల్ : స్త్రీ సాధికారత కోసం, వారి హక్కుల కోసం కృషి చేసిన సావిత్రి బాయి జీవితం ఆదర్శ ప్రాయమని, వారు చూపిన మార్గాన్ని అనుసరించడమే వారికి మనమిచ్చే నివాళి అని సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకటశివ పేర్కొన్నారు. స్థానిక భగత్ సింగ్ నగర్ సిపిఐ శాఖలో మంగళవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలో స్త్రీ చైతన్యాన్ని కలిగించిన వారిలో ముఖ్యులన్నారు. సమానత్వం, సౌభ్రాతృత్వం, మానవహక్కులు వంటి భావనలు విద్య ద్వారానే సాధ్యమవుతాయని జ్యోతిరావు పూలే ద్వారా సావిత్రిబాయి పూలే బలంగా విశ్వసించారని తద్వారా సావిత్రిబాయి ఈ దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు అయ్యారన్నారు. ఏపీ నగర కార్యవర్గ సభ్యురాలు వడ్ల భాగ్యలక్ష్మి, పగడ పూల వీరాంజనేయులు, భగత్ సింగ్ నగర్ సిపిఐ శాఖ కార్యదర్శి వడ్ల దేవి,సభ్యులు భూదేవి,శ్యామలమ్మ, సంపూర్ణమ్మ, సుబ్బమ్మ, పార్వతమ్మ, పద్మావతి, మాధవ, జాకీర, సిరాజీన్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అవ్వాతాతల అభివృద్ధి కోసమే పెన్షన్ల పెంపు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అవ్వా తాతల అభివృద్ధి కోసమే రూ.2750లు పింఛన్లు పెంచి వారి అభివృద్ధి కోసమే పెన్షన్లు పెంపు అని మండల ఉపాధ్యక్షురాలు బోగా గీతాదేవి అన్నారు. మంగళవారం స్థానిక ఒంటిమిట్ట మండల పరిషత్ కార్యాలయం లో పింఛన్ల పెంపు కార్యక్రమంలో భాగంగా తాహసీల్దార్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీవో రెడ్డయ్య నాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు బోగా గీతాదేవి అధ్యక్షతన పింఛన్ పెంపుదల స్వర్ణోత్సవాలలో మంగళవారం నూతన పెన్షన్‌దారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పింఛన్ వలన అవ్వాతాతలు, వికలాంగులు మంచి పౌష్టికాహారం తీసుకుంటున్నారని ఈ డబ్బు చూసి కొందరు వారి భర్తలు, కొడుకులు, భార్యలు బాగా చూసుకుంటున్నారని పింఛన్ పెంపుదల చాలా మంచిదన్నారు.

ఎవన్ స్కేటర్ అకాడమీ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-సిద్ధవటం : మండలంలోని బొగ్గిడివారి పల్లి గ్రామ పంచాయతీలో నివాసమున్న పవన్ కళ్యాణ్ ఏవన్ స్కేటర్ అకాడమీ శిక్షణ కార్యక్రమంను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తను మాట్లాడుతూ మండల పరిధికి సమీపంలో నుండి ప్రారంభోత్సవం జరిగిందని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,జనవరి నెలలో రోల్ భాల్ కన్స్ట్రక్షన్ ప్రోగ్రాం ఉంటుందని జిల్లా నలుమూల నుండి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని స్కేటింగ్ చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఆసక్తి కలిగిన వాళ్లు తమ మొబైల్ 9121093386 నెంబర్లకు కాల్ చేయగలరని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కేటింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

దొరస్వామి నాయుడు విగ్రహాన్ని తొలగించడం దారుణం

పాఠశాలకు ఆయన పేరునే నామకరణం చేయాలి: టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రామగోపాల్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం అహోబిలపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పాత జూనియర్ కళాశాల)లో స్థలదాత పాలెం దొరస్వామి నాయుడు విగ్రహాన్ని తొలగించడం దారుణమని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి టీడీపీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత విద్యార్థుల విద్యావ్యాప్తి కోసం కోట్లాది రూపాయల విలువచేసే ఆస్తులను సైతం దారబోసిన దొరస్వామినాయుడు పేరునే పాఠశాలకు నామకరణం చేయాలన్నారు. అలాగే టీడీపీ అధికారంలోకి రాగానే తిరిగి తొలగించిన విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని ఆయన స్పష్టంచేశారు. ప్రస్తుతం దొరస్వామి నాయుడు విగ్రహం ఎక్కడ ఉందో ఏ ఒక్క అధికారి స్పష్టంచేయలేదన్నారు. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం బంగారుపాలెంకు చెందిన దొరస్వామినాయుడు ఇక్కడ మొదట బాలికల పాఠశాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆ తర్వాత అప్పట్లో రైతుబడి పేరిట మరో పాఠశాలను ఏర్పాటుకు కృషి చేశారన్నారు. దొరస్వామి నాయుడుకు ఈ ప్రాంతంతో సంబంధం లేకపోయినా ఒక సంఘ సంస్కర్తగా ఉదారస్వభావంతో 1957వ దశకంలో ప్రభుత్వ పాఠశాలతో పాటు జూనియర్ కళాశాలను ఏర్పానటు చేశారన్నారు. అప్పట్లో రూ.9వేల ఖర్చుతో నాలుగు రూములు ఏర్పాటు చేశారన్నారు. అనంతరం 1986లో అప్పటి కడప పార్లమెంటు సభ్యులు డాక్టర్ డిఎస్ రెడ్డి చొరవతో దొరస్వామి నాయుడి విగ్రహాన్ని ఆవిష్కరించారన్నారు. ఇక్కడ తొలగించిన విగ్రహాన్ని చెత్తకుప్పలో పడవేయడం అత్యంత దారుణమన్నారు. ఇదే పాఠశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు మంచి ప్రయోజకులుగా, మేధావులుగా ఎదిగారన్నారు.. ఇదే పాఠశాలను వైసీపీ ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం ద్వారా పాత భవనాలను కూలగొట్టి వాటి స్థానంలో నిర్మించిన కొత్త భవనాలను గత నెల 24వ తేదీన సీఎం జగన్ ప్రారంభించారన్నారు. ఇటీవల కాలంలో ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరును వైఎస్సార్ యూనివర్శిటీగా పేరు మార్చారన్నారు. ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దొరస్వామి నాయుడు విగ్రహాన్ని తొలగించడం బాధాకరంగా ఉందన్నారు. అలాగే లయోలా విద్యాసంస్థలలో వైఎస్ కుటుంబ సభ్యులకు ఏ మాత్రం సంబంధంలేదని విగ్రహాలను తొలగిస్తామంటే మీరు అంగీకరిస్తారా అంటూ సీఎం జగన్ ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ ప్రాంత విద్యార్థులకు కోసం ఆస్తులను సైతం దారబోసిన దొరస్వామి నాయుడు విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో 2024లో టీడీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని అప్పుడు తిరిగి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి, బొజ్జా మైసూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : మహిళల విద్య కోసం కృషిచేసిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే ఒకరని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగా ల సూర్య కళావతి అన్నారు. సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా యూనివర్సిటీలో ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి, రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ. సురేంద్రనాథ్ రెడ్డి ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ. సురేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళల పట్ల వివక్షత కొనసాగుతున్న సమయంలో వారిలో చైతన్యాన్ని నింపి ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు సావిత్రిబాయి పూలే ఎంతగానో శ్రమించారని అన్నారు.

ప్రేమస్వరూపిణి సావిత్రి బాయి పూలే..

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా కడప నగరంలోని రాజు హై స్కూలు నందు వారి జన్మదిన వేడు కలను స్కూలు కరస్పాండెంట్ పార్వతమ్మతో, హెడ్మాస్టర్ బొజ్జా ఓబయ్య యాదవ్, ఉపాధ్యాయురాళ్లతో, విద్యార్థిని, విద్యార్థులతో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి, కేక్ కట్ చేసిన అనంతరం బి.సి. సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, జామెట్రీ బాక్స్ లు ఇతర విద్యార్థిని విద్యార్థులకు నోటుపుస్తకాలను, కలర్ పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి.సి. సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాసా కోదండ రామ్, కరెస్పాండెంట్ పార్వతమ్మ, హెడ్మాస్టర్ బొజ్జా ఓబయ్య యాదవ్, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు రెడ్డయ్య యాదవ్ మాట్లాడుతూ పూలే ఆదర్శ జీవితాన్ని స్పూర్తిగా తీసుకుని మహిళలను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా పరిపుష్టం చెందినప్పుడే మహనీయులు కలలుగన్న మహిళా సాధికారత సాధ్యమన్నారు. రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు పీర్ల గంగాధర్ యాదవ్, బిసి నాయకులు రమేశ్, వెంకటేష్, సురేంద్ర, ఆంజనేయులు, వరలక్ష్మి, మహేశ్వరి, స్వప్న, జబీన, హిమబిందు, శాంతి పాల్గొన్నారు.

మానవతావాది సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర-అట్లూరు : సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే గొప్ప మానవతావాది అని చిన్నకేశం పల్లె ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపా ధ్యాయుడు కె.గంగయ్య పేర్కొన్నారు. మంగళవారం సావిత్రిబాయి పూలే 192 వ జయంతిని పురస్కరించుకుని చిన్నకేశంపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మాదన విజయ కుమార్, ఉపాధ్యాయులు టి.పెంచలయ్య, టి.వి.సుబ్బారావు, సి.వరలక్ష్మి, గౌస్‌బాష,యన్.సురేష్ రవికుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక గఫూర్ స్కూల్‌లో మంగళవారం సిఐటియు, ముస్లిం ఐక్య వేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే 192వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సమాజానికి సావిత్రిబాయి అందించిన సేవలను కొనియాడారు. సీఐటీయూ నాయకులు చిన్న నరసిం హులు, గౌరవ అధ్యక్షులు సర్వర్ వలి,పులివెందుల మీడియా కన్వీనర్ చాంద్ భాషా,పులివెందుల మండల అధ్యక్షులు మహమ్మద్ షఫీ, ఉపాధ్యక్షులు జాఫర్,ఇమామ్ సాహెబ్,మిలిటరీ భాష పాల్గొన్నారు.

వికలాంగుల కార్యాలయంలో: స్థానిక వికలాంగుల కార్యాలయంలో మంగళవారం సావిత్రిబాయిపూలే 192వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, రిటైర్డు టీచర్ ప్రేమ్ చంద్ కిషోర్, వైయస్సార్ సిపి యూత్ లీడర్ దేరంగుల ప్రశాంత్, రాజు, రాఘవ రెడ్డి, రాజా, మురళి, వికలాంగుల సంఘ కార్యవర్గ సభ్యులు సోనీ ,చైతన్య, బషీర్,అంజి జగదీష్ పాల్గొన్నారు.

వేంపల్లెలో: స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం జరపడం జరిగినదని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా సావిత్రి బాయిపూలే జీవిత విశేషాలను ఆమె సంఘ సంస్కరణలను మహిళ విద్యాభివృద్ధికి పునాది వేసిన విధానాన్ని కళాశాల విద్యార్థినీలు వకృత్వ పోటీలలో పాల్గొని వివరించారు కార్యక్రమంలో లైబ్రరీన్ మాధవరావు ,వృక్ష శాస్త్ర అధ్యాపకులు శ్రీకాంత్ రెడ్డి ,వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాసులు ,గణిత శాస్త్ర అధ్యాపకులు సుధాకర్, పీడి తేజేంద్ర ,అధ్యాపక, అధ్యాపకేత్ర బృందం విద్యార్థులు పాల్గొన్నారు

మండల అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలంలోని ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు మండల అభివృద్ధికి కృషి చేయాలని ఒంటిమిట్ట మండల ఉపాధ్యక్షురాలు బోగా గీతాదేవి అన్నారు. మంగళవారం ఒంటిమిట్ట మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు తాహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, ఎంపీడీవో రెడ్డయ్య, ఈఓపీఆర్‌డీ కుమార్ రంగయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు బోగా గీత అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. అనంతరం ఒకొక్క శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, మంటపంపల్లె ఎంపీటీసీ బాష, గంగపేరూరు ఎంపీటీసీ పిడుగు రాజలక్షుమ్మ, కోఆప్షన్ మెంబర్ షఫీ, ఒంటిమిట్ట ఎంపీటీసీ సుప్రియ, గొల్లపల్లె సర్పంచ్ లక్ష్మీనారాయణ, మాధవరం సర్పంచ్ బస్సిళ్ల లక్ష్మీదేవి, రాచపల్లె సర్పంచ్ కడప సుబాన్‌బి, ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత, ఒంటిమిట్ట మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



కడప ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో బిడ్డ అపహరణ కలకలం

విశాలాంధ్ర- కడప రిమ్స్:కడప నగర పరిధిలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మంగళవారం కలకలం సృష్టించింది చిన్న చెప్పలి గ్రామానికి చెందిన మహబూబ్ జాన్ గత నెల 25వ తేదీన ఆసుపత్రిలో చేరి 26న బిడ్డకు జన్మనిచ్చింది. సదరు బిడ్డను కడప అక్కాయిపల్లికి చెందిన 28 సంవత్సరాల సోని అనే మహిళ అపహరణకు ఎత్నించింది. అపహరించి తీసుకెళ్లింది. ఆసుపత్రి భద్రత సిబ్బంది వెంటనే అప్రమత్తమై నిందితురాలిని బిడ్డను గాలించి పట్టుకొని గంటల వ్యవధిలోని ఆసుపత్రికి తీసుకొని వచ్చారు. బిడ్డను తల్లి చెంతకు క్షేమంగా చేర్చారు. అపహరించిన నిందితురాలిని అడుగగా తనకు పిల్లలు లేకపోవడంతో, భర్త చని పోవడంతో అపహరించినట్లు తెలిపింది. ఈ విషయమై ఆసుపత్రి ఆర్ఎంవోను వివరణ కోరగా భద్రతా సిబ్బంది త్వరితగతిన స్పందించి బిడ్డను క్షేమంగా తల్లి వద్దకు చేర్చారన్నారు. ఇలాంటి సంఘటనలు ఆస్పత్రిలో పునరావృతం అవ్వకుండా మరింత చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వార్డు పర్యటన

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పట్టణ పరిధిలోని గరి గుట్ట, బేతెల్ చర్చి,బాకరాపురం తదితర ప్రాంతాల్లో మంగళవారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డిలు పర్యటించారు. బాకరాపురం నందు పైప్ లైన్ మరమ్మత్తు కారణంగా 3 రోజులుగా నీటి సరఫరా లేదని తెలుసుకొని వెంటనే పైప్ లైన్ మరమ్మత్తు పనులను చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలని సిబ్బందికి సూచించారు. పైప్ లైన్ మరమ్మత్తు పనుల యందు నిర్లక్ష్యం వహించిన పబ్లిక్ హెల్త్ అధికారులను, కాంట్రాక్టర్లను తీవ్రంగా మందలించారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఖాజీపేట : కడప జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్‌ను కలిసి నూతన సంవత్సరం సందర్భంగా పూలబొకేతో సత్కరించి శుభాకాంక్షలను హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మన్ దాసరి నవీన్ తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ఎస్పీ ఆశించారు. కడప జిల్లాలో శాంతిభద్రతల విషయంలో ఎస్పీ కృషి అభినందనీయమైనదని రాష్ట్ర వైస్ చైర్మన్ నవీన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఎడ్యుకేషన్ సెల్ కాశీభట్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్‌లు ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వ పురుషుల కళాశాల అధ్యాపక సంఘం (జి.సి.టి.ఏ) పాటుపడుతున్నదని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం తన ఛాంబర్‌లో నూతన సంవత్సర క్యాలెండర్ను అధ్యాపక సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జి.సి.టి.ఏ) ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు డా. శశికాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి లెఫ్టినెంట్ డా. నీలయ్య, జిల్లా ఆర్థిక కార్యదర్శి డా. పి. రామకృష్ణ, జోనల్ అధ్యక్షులు డా. పి.వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, అధ్యాపకులు డాక్టర్ ఎంవి సురేష్‌బాబు, శివరాం డాక్టర్ సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాదాసు మురళీ, రామచంద్రారాజు, విశ్వనాథ్, రాయపుగౌడ్, నాగేష్, శ్రీనివాసులు, చల్లారవి, రమణ, సుబ్బరాజు, ప్రసాద్, ఏసునాథరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శ్రీను, రమణ, మల్లికార్జున, అన్వర్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం:టీడీపీ

విశాలాంధ్ర - చెన్నూరు : ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రంలోని ప్రజలను మోసం చేసి గద్దెని ఎక్కి తుగ్లక్ పాలన చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కల్లూరి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బయనపల్లి, చెన్నూరులోని సరస్వతి నగర్, రాజుల కాలనీలలో "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పోతేనే అందరికీ పించన్లు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఒక సంవత్సరం వస్తే నెక్స్ట్ సంవత్సరం వారికి సంక్షేమ పథకం రాదని వారిని అనర్హులుగా చూపుతారన్నారు. అలాగే ఈ నెలలో ఎంతోమంది అవ్వ తాతలకు పింఛన్లను తొలగించిన ఘనత జగన్ ప్రభుత్వానిదె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, రాష్ట్ర రైతు సంఘం నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, టిడిపి ఉప మండలాధ్యక్షుడు కుంచం రామకృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్, జడ లక్ష్మీనారాయణ, మన్నెం మోహన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, జింకా సుబ్బరాయుడు, కాశీం పీరా, కార్యకర్తలు పాల్గొన్నారు.

పతనావస్థకు చేరుకున్న వైసీపీ సర్కార్
ఓటమి భయంతో చీకటి జీవో విడుదల: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన వైకాపా ప్రభుత్వం పతనావస్థకు చేరుకున్నదని తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ పట్ల పెరుగుతున్న ప్రజాభిమానాన్ని చూసి తట్టుకోలేక జీవో 1 అనే చీకటి జీవోను నూతన సంవత్సర కానుక విడుదల చేశారని రోడ్ షోలు సభలో సమావేశాలను నిర్వహించరా దంటూ జీవోను తీసుకురా డానికి గమనిస్తే వైకాపాకు ఓటమి భయం పట్టుకున్నదని అర్థమవుతున్నదన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబు నాయుడు ఇదేమి ఖర్మ రా బాబు పేరుతో చేపట్టిన నియోజకవర్గాల పర్యటనలో ప్రజలు టిడిపి పట్ల చూపిస్తున్న అభిమానాన్ని వైకాపా సర్కార్ తట్టుకోలేక పోతున్నదన్నారు. నారా లోకేష్ త్వరలో యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్రను అడ్డుకునేందుకు వైకాపా సర్కార్ ఈ జీవోను తీసుకురావడం జరిగిందన్నారు. ఎన్ని అడ్డంకులు విధించిన ఆటంకాలు కల్పించిన ఇదేమి ఖర్మ రా బాబు కార్యక్రమంతో పాటు నారా లోకేష్ పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. గుంటూరు నెల్లూరు కార్యక్రమా లలో జరిగిన దుర్ఘటనలకు పోలీసుల వైఫల్యమే కానీ టిడిపిది ఎటువంటి తప్పిదం లేదన్నారు. ప్రస్తుతం రాజమండ్రిలో జరిగిన సీఎం కార్యక్రమంలో ఒక వృద్ధురాలు తీవ్రంగా గాయపడడం జరిగిందని దీనికి ముఖ్యమంత్రి బాధ్యత వహిస్తాడా అని ప్రశ్నించారు. జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి చీకటి జీవులతో టీడీపీ ప్రభంజనాన్ని అడ్డుకోలేరని, ప్రజల విశ్వాసాన్ని వైకాపా కోల్పోయింది అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి హరిప్రసాద్ మాట్లాడుతూ 1860లో వచ్చిన పోలీస్ యాక్ట్ మేరకు జీవో 1 తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఎన్ని కుట్టలు కుతంత్రాలు పండిన టిడిపి ప్రభంజనాన్ని వైకాపా సర్కార్ అడ్డుకోలేదన్నారు.

తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రీబాయి పూలే

విశాలాంధ్ర-కాశినాయన : ఆధునిక భారతదేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రి భాయి పూలే అని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, తెలుగు పండితులు తిరుపేలయ్య పేర్కొన్నారు. మండలంలోని రెడ్డికొట్టాల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రి భాయిపూలే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి భాయి పూలే అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాక చంద్రశేఖర్, సురేష్ కుమార్, కవిత, పరిమళ జ్యోతి, పాల్గొన్నారు.

కొళాయి కనెక్షన్ల పురోగతిపై సమీక్ష

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కొళాయి కనెక్షన్ల పురోగతిపై మునిపాలిటీ పరిధి నందలి వార్డు సచివాలయం ఆమీనిటీ సెక్రెటరీలతో సంబంధిత అధికారులతో మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డి సమీక్షించారు. సచివాలయం పరంగా అమీనిటి సెక్రటరీలకు నిర్దేశించిన అక్రమ కొళాయి కనెక్షన్‌లను గుర్తించి వాటిని రెగ్యులర్ చేయించే కార్యక్రమ వివరాలను తెలుసుకున్నారు. మునిసిపాలిటి పరిధి నందు జరుగుతున్న ప్రతి అభివృద్ధి పనిని విధిగా పరిశీలించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా పార్ట్ హెూల్స్,రోడ్డు రిపెర్ల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీల పై వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు.

అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో రాత్రి సమయాల్లో రోడ్ల వెంబడి ఫుట్ పాత్‌లపై నిద్రిస్తున్న అభాగ్యులకు ఇక్కడి మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దుప్పట్లను పంపిణీ చేశారు. ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్, రాణివనం, వేంపల్లె రోడ్డు, ముద్దనూరు రోడ్డు, కడప రోడ్డు, మార్కెట్ యార్డు, ఐసీఎల్ పరిశ్రమ, శ్రీ చౌడేశ్వరి మాత ఆలయం వంటి ప్రాంతాలలో చలికి గజగజ వణుకుతూ నిద్రిస్తున్న పేదలకు ఈ దుప్పట్లు ఎంతో ఉపకరించాయని చెప్పవచ్చు. మానవత ఉదారత పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నత వర్గాలు ఇలాంటి సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని వారు ఆకాంక్షించారు. ఇటీవలి కాలంలో మానవత స్వచ్ఛంద సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాల పట్ల పలువురు అభినందిస్తున్నారు. కాగా ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కల్లూరు గంగాధర్‌రెడ్డి (కెఓఆర్), సంస్థ ప్రతినిధులు రఘురామిరెడ్డి, జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, షేక్ షర్ఫుద్దీన్, నాగెళ్ల విజయశేఖర్‌రెడ్డి, రాచమల్లు రాజవర్ధన్‌రెడ్డి, సానేపల్లి సుభాష్‌రెడ్డి, ఆర్.శివకుమార్‌రెడ్డి, బి.శివకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సభలు, ర్యాలీలు నిషేధించడం తగదు: టీడీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం రోడ్లపై సభలు, ర్యాలీలు నిషేధించడం ప్రతి పక్షాలను అణగదొక్కే చర్యలో భాగమేనని, రక్షణ కల్పించవలసిన పోలీసులు, రక్షణ కల్పించకుండా ముందస్తు అనుమతితో సభల నిర్వహించిన వారిపై కేసులు పెట్టడం దుర్మార్గమని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి మునిరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వికాస్ హరికృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం, పోలీసులు ప్రతిపక్ష నాయకులకు, వారు నిర్వహించే సభలకు, ర్యాలీలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ప్రతిపక్ష నాయకుల సభలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అది ప్రభుత్వ వైఫల్యమే నన్నారు. అలాగే గతంలో రాజశేఖర రెడ్డి, జగన్మోహన్ రెడ్డి పాదయాత్రల్లో ఎటువంటి సంఘటనలు జరగకుండా నాటి ప్రభుత్వం పకడ్బందీగా వారికి రక్షణ కల్పించిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు సభలకు వచ్చే జన సునామీని చూసి ప్రభుత్వం భయపడుతోందన్నారు. జనవరి 27 నుండి యువ కెరటం నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్రను అడ్డుకునే చర్యల్లో భాగంగానే ఈ జీవో నెంబర్ వన్ తీసుకొని వచ్చారని తక్షణమే ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రమైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు జిలానీ, టిఎన్‌టియూసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జింకా శ్రీను, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసాపేట శివ, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ జనార్ధన్, 22వ డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు జఫ్రూలాఖాన్, టిడిపి నాయకులు విశ్వనాథ్, అనిల్ పాల్గొన్నారు.

బంగారుపతకం సాధించిన విద్యార్థి

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక సిఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాల చెందిన విద్యార్థి ఎం పవన్ కుమార్ బంగారు పతకం సాధించారని ఆ కళాశాల కరస్పాండెంట్ సివి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 28 వ తేదీన కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరంలో రాన్ ఇంటర్నేషనల్ పాఠశాల నందున మూడవ ఓపెన్ ఇంటర్నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌గా బంగారు పథకం సాధించారన్నారు. అంతకుముందే కరస్పాండెంట్ రాజగోపాల్ రెడ్డి శిక్షణ అధికారి సుమన్ బాబు ఫిజికల్ డైరెక్టర్ బి నరహరి విజయ్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

శభాష్ 'వాలంటీర్'

విశాలాంధ్ర-యర్రగుంట్ల : సామాజిక పింఛన్లకు సంబంధించి లబ్దిదారులు అనారోగ్య కారణాలతో సుదూర ప్రాంతాల్లోని ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న తరుణంలో సైతం కొంతమంది వాలంటీర్లు వ్యయ ప్రయాసలకోర్చి అక్కడికి వెళ్లి పింఛన్ మొత్తాలను సదరు లబ్దిదారులకు అందిస్తున్న వైనాలను మనం గమనిస్తున్నాం. స్థానిక పురపాలిక పరిధి నాలుగవ సచివాలయం ప్రాంతంలో నివసిస్తున్న కటిక పెద్దముని స్వామి అనే వ్యక్తి తన కాలి తొడకు శస్త్ర చికిత్స చేయించుకొని కడపలోని రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆ సచివాలయ పరిధిలో వాలంటీర్‌గా పనిచేస్తున్న సి.సుధాకర్‌యాదవ్ అక్కడికి వెళ్లి పింఛన్ మొత్తాన్ని పెద్ద మునిస్వామికి అందజేయడం జరిగింది. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి, సచివాలయ నోడల్ అధికారి లక్ష్మీనారాయణ, సీనియర్ అసిస్టెంట్ స్నేహలత, సచివాలయ అడ్మిన్ సురేంద్ర, వెల్ఫేర్ సెక్రటరీ రాజేశ్వరి తదితరులు మంగళవారం వాలంటీర్ సుధాకర్ యాదవ్‌ను అభినందించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా ప్రభుత్వ ఆశయం మేరకు విధులను నిర్వహించడం హర్షనీయమన్నారు.

అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పై అట్లూరు మండల్ వాట్సాప్ గ్రూప్‌లో అనుచిత వాఖ్యలు చేసిన రొండ్లా మనోహర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని రాష్ట్ర మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షురాలు కొటపాటి సుబ్బమ్మ, ఎంఎస్‌పి జిల్లా నాయకులు మాతయ్య, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అదనపు కార్యదర్శి పి. కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం కడప నగరంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. అట్లూరు మండలం కుంభగిరి గ్రామానికి చెందిన రొండ్లా మనోహర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ దేశద్రోహి కేసు నమోదు చేయాలని, ఏ విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బహిరంగంగా ఆయనకు క్షమాపణ చెప్పాలని దళిత ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలమహానాడు కడప జిల్లా అధ్యక్షురాలు జ్యోత్స్న, దళిత ప్రజావేదిక జిల్లా నాయకులు ఓబులపతి, వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చిన్న సుబ్బయ్య యాదవ్, నరసింహులు, దళిత విద్యార్థి సంఘ నాయకులు జయవర్ధన్, నాగేంద్ర, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ నగర్‌లో నీటి సమస్యను పరిష్కరించాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరం 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్‌లో మంచి నీటి సమస్యను పరిష్కరించాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు వి.భాగ్యలక్ష్మీ, నారాయణలు కోరారు. మంగళ వారం 14వ డివిజన్ సచివాలయం లో అడ్మిన్ కార్యదర్శికి సిపిఐ నేతృత్వంలో స్థానికులు వినతి పత్రం సమర్పించారు. ఎన్టీఆర్ నగర్ కాలనీ గుడి లైన్ లోని నివాసాలకు దాదాపు 6 నెలల నుంచి మునిసిపాల్ కార్పొరేషన్ నీటి సరఫరా లేదన్నారు. ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం పనుల వల్ల నీళ్లు నిలుపుదల చేయడం జరిగిందని, బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయినప్పటికీ నీళ్లు వదలక పోవడంతో స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రక్క ఏరియా నుంచి నెలల తరబడి నీళ్లు తెచ్చుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా తక్షణమే త్రాగునీటి సమస్యని పరిష్కరించాలని, లేకపోతే ఆందోళన చేపడుతామని పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో స్థానికులు నర్సమ్మ అనంతమ్మ, పుల్లయ్య, రంగమ్మ,రాములు తదితరులున్నారు.

సావిత్రిబాయిపూలే సేవలు చిరుస్మరణీయం
చైర్మన్ డాక్టర్ వరప్రసాద్

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: సంఘ సేవకురాలు సావిత్రి బాయి పూలే సేవలు చిరస్మరణీయ మని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ కొనియాడారు. మున్సిపల్ పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన కార్యదర్శి దేరంగుల ప్రశాంత్ ఆధ్వర్యంలో మంగళవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వరప్రసాద్ మాట్లాడు తూ స్వాతంత్రానికి పూర్వము మహిళా ఉపాధ్యాయురాలుగా సమాజంలోని మహిళలకు ఉచిత విద్యను అందించి మహిళలను చైతన్యపరచి సామాజిక దురాచా రాలైన సతీసహగమనము మహిళా అవిద్య మూఢనమ్మకాల రూపుమాపడానికి ఎంతో కృషి చేశారన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో మహిళా భాగస్వామము దోహద పడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో దేరంగుల ప్రశాంత్ , వైస్సార్ సీపీ బీసీ సెల్ అధ్యక్షులు చంద్రమౌళి, వైస్ చైర్మన్ షేక్ హఫీజ్, వైసీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సాములూరు రాజా, మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం పులివెందుల నియోజకవర్గ ఎస్సి వింగ్ చైర్మన్ మురళీకృష్ణ, వినాయక క్లినికల్ ల్యాబ్ ఓనర్ రాఘవరెడ్డి, సంపత్ ఇస్మాయిల్ భాష డ్రైవర్ శీను తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో: తొండూరులోని ఎస్ఎఫ్ కార్యాలయంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిశోర్ మాట్లాడు తూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి ,నిమ్న వర్గాల అభివృద్ధికి కృషి చేసిన కుల,మతాలకతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని సావిత్రిబాయిపూలే అన్నారు. భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పీడిత ప్రజలు స్త్రీల కోసం కృషి చేసిన తొలితరం మహిళ అని కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ జిల్లా సలహాదారుడు మద్దూరి హరికృష్ణ, ఎస్ఎఫ్ కడప జిల్లా కో కన్వీనర్ భాష, ఎస్ఎఫ్ తొండూరు మండల కన్వీనర్ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అసమర్థ పాలనకు చరమగీతం: టీడీపీ

విశాలాంధ్ర-వేముల: వైసీపీ అసమర్థ పాలనకు ప్రజలు చరమ గీతం పాడే రోజులు దగ్గర పడ్డా యని టీడీపీ నేత లు పునరుద్ఘాటించారు. వేముల మండలం వి కొత్తపల్లె గ్రామంలో మంగళవారం టీడీపీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కడప పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, సీనియర్ నాయకులు మల్లెల లింగారెడ్డి, పేర్ల పార్థసారధిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారందరూ గ్రామంలో కలియతిరిగారు. సమస్యలను తెలుసుకున్నారు. అనం తరం వారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రజావేదిక కూల్చి వేతతో పతనం ప్రారంభమైందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనరు బ్రహ్మయ్య, మండల క్లస్టర్ ఇంచార్జి భాస్కర్ రెడ్డి, పెర్నపాడు చిన్న అంకిరెడ్డి, డిష్ శ్రీరామి రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు విశ్వేశ్వర రెడ్డి, ఓబుళరెడ్డి రెడ్డి యాదవ్, మాజీ మండ లాధ్యక్షుడు ఓబయ్య, నారెపల్లి రమణ రెడ్డి, యేసు, గొల్లల గూడూరు సిద్ధారెడ్డి, గొల్లలగూడూరు రవి, రాచకుంటపల్లె ఓబులేసు, నల్లచెరువుపల్లె రాజారెడ్డి, బాలపుల్లారెడ్డి, పెండ్లూరు రవి, చాగలేరు క్లస్టర్ ఇంచార్జి గంగాధర రెడ్డి, కోట బయపు రెడ్డి, పాల్గొన్నారు.

నూతనంగా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

విశాలాంధ్ర - మైదుకూరు : రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పండగ కొనసాగుతుందని ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డి అన్నారు. మైదుకూరు మున్సిపాలిటీలోని స్త్రీ శక్తి భవనంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ డబ్బులు రూ.2000 నుండి 2750లకు సీఎం జగన్ పెంచార న్నారు. తాజాగా మైదుకూరులో 123 మందికి నూతనంగా పెన్షన్లు మంజూరయ్యాయని రాష్ట్రవ్యాప్తంగా 2,31,989 మందికి నూతనంగా సీఎం జగన్ పింఛన్ అందిస్తున్నారన్నారు. మున్సిపాలిటీలో అవినీతికి పాల్పడిన కోట్ల రూపాయలను తప్పక రికవరీ చేస్తామన్నారు. మునిసిపాలిటీలో టిడిపి వారు అవినీతి చేయకుంటే క్యాష్ బుక్, పేమెంట్ రిజిస్టర్, రికార్డ్స్ ఎందుకు చూపించడం లేదు అని ప్రశ్నించారు. మైదుకూరు మున్సిపాలిటీలో వైసిపి పాలనలో ఎక్కడైనా అవినీతి జరిగిందని చూపించగలరా అని టిడిపి వారికి సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో మాచనూరు చంద్ర, చాపల షరీఫ్, శ్రీమన్నారాయణ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

KAMALAPURAM NAGARA PANCHAYATI

e Procurement Tender Notice No. 30 to 41/15FCG2020-21/AE/KNP

(SHORT TENDER -1st CALL), Dated 02.01.2022

Estimated Cost (15FCG-2020-21) 12 No. work Rs. 54,71,197.00/-	
Bid Document downloading Start time	: 03.01.2023 @10.00AM
Bid Document downloading end time	: 11.01.2023@4.00PM
Last date/Time of receipt of Tender	: 11.01.2023@5.00PM
Contact: Commissioner, Kamalapuram Nagar Panchayat-9603088611 Further details can be seen@ e Procurement market place@ www.eprocurement.gov.in Assistant Engineer, Contact No 9494161444. Deputy Exective Engineer, Contact No. 9989539068	

Sd/- Commissioner,Kamalapuram Nagara Panchayat.

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కడప.

ఓ.ఎస్. నెం.1112 / 2022

నువ్వుల లక్ష్మీదేవి, W/o నువ్వుల వెంకటసుబ్బయ్య, హిందూ, వయస్సు 43 సంవత్సరాలు, చిరునామా, ఇంటి. నెం. 38/166-5-2-4, ఎస్.ఆర్.నగర్, చిన్న చౌక్ అర్బన్, కడప నగరం, వైఎస్ఆర్ జిల్లా.

... వాది/పిటీషనర్

//కు//

1.వసువులేటి శృతి, వైఫ్ ఆఫ్ సింగారెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి, హిందూ, వయసు సుమారు 30 సంవత్సరాలు, డి1 .

2.సింగారెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి, సన్నాఫ్ ఎస్.నాగసుబ్బారెడ్డి, హిందూ, వయసు సుమారు 32 సంవత్సరాలు, డి2.

పై తెలిపిన ఇరువురి చిరునామా, ఇంటి నెంబర్ 2/37, కాపువీధి, వేంపల్లి టౌన్ & మండలం, వైఎస్ఆర్ జిల్లా.

..... ప్రతివాది నెంబర్ 1 మరియు 2

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో 1 మరియు 2 ప్రతివాదులైన వసువులేటి శృతి మరియు సింగారెడ్డి అనిల్‌కుమార్‌రెడ్డి గార్లకు కోర్టు వారు సమన్లు జారీ చేయుటను గురించి

ఇందుమూలంగా 1 మరియు 2 ప్రతివాదులైన మీకు తెలియజేయడం ఏమనగా వాది మీపై పై తెలిపిన ఓ.ఎస్. నెం.1112/2022 దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీకు నోటీసు పత్రికాముఖంగా జారీ చేయుటకు కోర్టు వారి ఆదేశం వాది పొందియున్నారు. కావున 12-1-2023వ తేదీన సదరు దావా వాయిదా ఉన్నది. కావున 12-1-2023 తేదీ ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టు యందు మీ ఇరువురు స్వయంగా కానీ, వకీలు ద్వారా కానీ హాజరుకావుట కొరకు రాజశ్రీ కోర్టు వారి ఆదేశములతో ఈ నోటీసు జారీ చేయడమైనది. మీ ఇరువురికి ఎటువంటి అక్షేపణలు ఉన్న ఎడల పై తేదీన కోర్టు వారికి తెలుపుకొనవలెను. లేని ఎడల రాజశ్రీ కోర్టు వారు మీపై పరోక్షంగా తీర్మానించబడును.

రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

// By Order Of The Hon'ble Court //

Sd /- THOTA BALA SUBRAMANYAM

Advocate for Plaintiff,

Ysr Kadapa City, A.P. INDIA

Cell No : 7989814243

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

వేమన జీవిత చరిత్ర ప్రతి విద్యార్థికి తెలియజేయాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : యోగివేమన జీవిత చరిత్ర ప్రతి విద్యార్థికి తెలియాలని రిటైర్డ్ డిప్యూటీ డీఈవో నాగముని రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లక్కిరెడ్డిపల్లె ఎంఆర్సీ భవన్ నందు యోగివేమన జీవిత చరిత్ర పుస్తకాలను ఆయన ఎంఈఓ చక్రా నాయక్ అందజేశారు. మండలంలోని ప్రతి పాఠశాలలోని ప్రతి విద్యార్థికి వేమన పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. కడప జిల్లాలో జన్మించిన యోగి వేమన దేశ చరిత్రలోనే గొప్ప పద్యభాగం కలిగిన వ్యక్తిని ఆయన పద్యాలు ప్రతి తరం విద్యార్థికి తెలియాలని ఆయన అన్నారు. వేమన చరిత్ర ప్రతి విద్యార్థికి అవసరం అన్నారు. నేటికీ ప్రతిరోజు యోగి వేమన పద్యాలు అందరి హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోయాయని ఈ పద్యాలు ప్రతి విద్యార్థి ఘటించాలని ఆయన అన్నారు. ప్రతి పాఠశాలకు ఈ పాఠ్యపుస్తకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలందించాలి- - ఆయుష్మాన్ భారత్ ఈకేవైసీ పూర్తి చేయండి
సచివాలయానికి వచ్చే సర్వీసులకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలి : కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం చిన్నమండెం మండలంలోని కొత్తపల్లె, మల్లూరు గ్రామ సచివాలయాలను జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేదవాడికి ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఇళ్ల నిర్మాణాలలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి సిమెంటు, స్టీలు, ఇసుక సకాలంలో ఇవ్వడం జరుగుతుందని లబ్ధిదారులందరూ త్వరితగతిన ఇళ్ల పూర్తి చేసుకునేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఎంపీడీఓలు కూడా తమ పరిధిలో సమీక్షలు నిర్వహించి ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన వాలంటీర్ల చేత ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ పూర్తి చేయించాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ కేవైసీ నిర్లక్ష్యం చేయరాదని హెచ్చరించారు. సచివాలయం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ఉన్నారు. ఎంత మంది రక్తహీనతతో బాధపడుతున్నారు. రక్తహీనతతో బాధపడే వారందరికీ ఐరన్ టాబ్లెట్లు పౌష్టికాహారం అందేటట్లు చూడాలని సంబంధిత ఏఎన్ఎం కు సూచించారు. బాలింతలు,గర్భిణీ మహిళలలో రక్తహీనతను దూరం చేయడానికి పోషకాహారమైన భోజనం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనతను పూర్తిగా నివారించి సచివాలయం పరిధిలో ఒక్కరు కూడా అనీమియా బాధితులు లేకుండా ఉండేటట్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి స్కూల్ లలో చదివే చిన్నారులకు సక్రమంగా పౌష్టికాహారం అందజేస్తూ వయసుకు తగ్గ బరువు ఎత్తు ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, సచివాలయానికి వచ్చే సర్వీసులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్దిష్ట సమ యంలోగా పరిష్కరిం చాలన్నారు. మ్యుటేషన్ దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరిం చాలని, గడువు దాటి ఏ ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు. అనంతరం సచివాలయం లో సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్మెంట్ రిజిస్టర్, సంక్షేమ పథకాల క్యాలెండర్, వైఎస్ఆర్ పింఛన్ కానుక, జగనన్న అమ్మఒడి, రైతు భరోసా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హుల, అనర్హుల జాబితా, ఎస్ఎల్ఏ గడువులోగా ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది పనితీరుపై అక్కడి ప్రజలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీరామ్ నాయక్, ఎంపీడీవో దివ్య, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు

ఉన్నత ఆశయాలతో విద్యార్థులు ముందుకు సాగాలి

విశాలాంధ్ర- గుర్రంకొండ: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కు మంచి స్థాయికి ఎదగాలని వారి నైపుణ్యతను చాటాల నే ఉద్దేశంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ట్యాబ్ పంపిణీ కార్యక్రమం నారద రెడ్డి ఆధ్వర్యంలో టి రాచపల్లి గ్రామం బురజపల్లిలో మంగళవారం నిర్వహిం చారు ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర జడ్పిటిసి సమ్రిన్ ముక్తియర్ ఆర్ బి కె చైర్మన్ జయ చంద్రారెడ్డి విద్యార్థులకు ట్యాబులు అందించారు అనంత రం వృద్ధు లకు పెంచిన పెంచెను అందించారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదరించాలని ఇలాంటి పథకాలు దేశంలో ఎక్కడ లేవని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాధా వీడియో వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర- బి.కొత్తకోట: భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్వర్గీయ సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మంగళవారం బి.కొత్తకోటలో బీసీ కాలనీలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో నిర్వహించారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకు న్నారు ఈ సందర్భంగా ఎంఈఓ రెడ్డి శేఖర్ మాట్లాడుతూ బాలికల విద్య ప్రోత్సహించడం అసమానతల రూపుమా పడం మహిళ హక్కులు సాధించడంలో కృషిచేసిన మహ నీయురాలని ఆమె సేవలను కొనియాడారు ప్రతి ఒక్క రూ ఆమె అడుగుజాడల్లో నడవాలని ఆయన పిల్లలను కోరారు ఈ కార్యక్రమంలో నక్క మహేష్ సచిన్ వెంకటేష్. సిద్దు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెంపు

విశాలాంధ్ర -బి కొత్తకోట: వైసీపీ ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలకు మోయలేని భారం పడిందని దీంతో ప్రజలు అల్లాడుతున్నారని బి కొత్తకోట మాజీ సర్పంచ్ కుడుం శ్రీనివాసులు అన్నారు మంగళవారం ఇది ఏమి కర్మ మన రాష్ట్రానికీ కార్యక్రమం పట్టణంలోని వాయులవంక వీధిలో పట్టణ టిడిపి అధ్యక్షులు బంగారం వెంకటరమణ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈసందర్భం గా వైసీపీ ప్రభుత్వంలో అక్రమ ఇసక విధానం పెరిగిన విద్యుత్ చార్జీలు చెత్త పన్ను తదితర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు వైసీపీ ప్రభుత్వంలోఏ వర్గ ప్రజలు సంతోషంగా లేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి నాయకులు ఎండి మస్తాన్ సుకుమార్ కనకంటి ప్రసాద్ షమీవల్లా శ్రీనాథ్ నాయుడు ఆనంద్. రాజు .అంజి పాల్గొన్నారు.

వైభవంగా మహావిష్ణు కళ్యాణం

విశాలాంధ్ర-రామాపురం : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణు దేవస్థానం మండలంలోని కంబారాయిని గుట్టపై మంగళవారం వైకుంఠ ద్వాదశి సందర్భంగా కళ్యాణోత్సవం కమనీ యంగా రమనీయంగా జరిగింది. స్వామి కళ్యాణాన్ని తిలకించుటకు మండల ప్రజలే కాకుండా వివిధ జిల్లాల నుంచి తండోపతండాలుగా వచ్చి స్వామి కళ్యాణోత్స వాన్ని తిలకించారు. కల్యాణోత్సవం వేద పండితుల మధ్య ఆలయ కమిటీ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి సతీమణి భారతీ లు వచ్చిన భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా స్వామి కళ్యాణోత్సవాన్ని కనురాల తిలకించే అన్ని ఏర్పాట్లు చేశారు. తదనంతరం స్వామి పుష్కరిణిలో చక్రస్నానం కన్నుల పండుగగా జరిగింది.

యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-నందలూరు :: ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, నందలూరు శాఖ ఆధ్వర్యంలో నందలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు మంగళవారం నూతన డైరీ, క్యాలెండ ర్ ఆవిష్కరణ జరిగినది. ఈ కార్యక్రమానికి నందలూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి శ్రీదేవి అధ్యక్షత వహించి డైరీ, క్యాలెండర్ ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమానికి యూటిఫ్ అధ్యక్షులు చంద్ర ఓబుళ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, రౌఫ్ భాష, సుధాకర్, కృపానందం, శామ్యూల్, శివ కుమార్, ఇమాంభాష, చిన్నరెడ్డన్న, ఆనంద్, జాకీర్, పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజ కవర్గం ఓబులవారిపల్లి మండలంలోని చెరువు లు, కుంటలు, వాగులు, వంకలు, దేవాలయ భూములు, ఆలయాలను తదితర ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఆ భూములను సంబంధిత అధికారులు స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేదలకు పంచి ఆదుకోవాలని ఓబులువారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి నాగమ్మ డిమాండ్ చేసింది. మంగళవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా కాపాడాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. గోవిందంపల్లి పంచాయతీలోని చెన్నకేశవ ఆలయాన్ని కూడ దొంగ ఆన్లైన్ చేసి బ్యాంకులలో లోన్లు కూడ పుట్టిస్తున్నారని విమర్శించారు. వీటి పైన సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వభూములు ఆక్రమణలకు గురవుతున్నాయని అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోవడం లేదని ఆగ్రహ వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అన్నమయ్య జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు.

పేదలకు బట్టల పంపిణీ

విశాలాంధ్ర -గుర్రంకొండ: స్వర్గీయ మాజీ ఎంపీపీ నక్క సిద్దయ్య 22వ వర్ధంతి పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు. మంగళ వారం పేదలకు బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా హౌస్పేట చైర్మన్ మాట్లాడుతూ మా నాన్న నక్క సిద్ధులు మాజీ ఎంపీపీగా ప్రజలకు అనేక సేవలందించారాని మా తాత రాజయ్య జెడ్పి ఉన్నత పాఠశాలకు ఐదు ఎకరాల భూమి విరాళంగా అందించిన ఘనత మండలంలో మా కుటుంబానికే ఈ గౌరవం దక్కిందన్నారు అలాంటి గొప్ప ఇంట్లో పుట్టిన మేము వారు వేసిన అడుగుజాడల్లోనే నడుస్తామని ప్రజలకు ఎల్లవేళలా సేవా దృక్పథంతో సేవా అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నక్కరాజు నక్క సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

జగన్ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలే

విశాలాంధ్ర - రామసముద్రం : జగన్ పాలనలో ప్రజలకు అన్నీ కష్టాలేనని టిడిపి మదనపల్లి నియోజక వర్గ ఇంచార్జ్ దొమ్మ లపాటి రమేష్ ఆరోపించారు మంగళ వారం మండలం లోని మూగవాడి పంచాయతీ నందు మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు వైసీపీ పాలన వలన ఇప్పటికే రాష్ట్రం అధోగతి పాలైందని మండిపడ్డారు ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ప్రజల నుండి పెద్దఎత్తున స్పందన వస్తోందన్నారు. ప్రభుత్వం మీద ఉన్న వ్యతిరేకతతో ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు కోశాధికారి సీతప్ప కొండూరు నారాయణరెడ్డి శివారెడ్డి ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వ పాఠశాల, కళాశాల అభివృద్ధికి సహకరిం చాలని ప్రజాసేవకులు పాములపాటి వెంకట సుబ్బానాయుడు పేర్కొ న్నారు. మంగళవారం రైల్వేస్టేషన్ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషకం అందిస్తూ విద్యాభివృద్ధికి సహకరిస్తున్నాన న్నారు.విద్యార్థులు కూడ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకొని కళాశాలలకు ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై నరసింహ మూర్తి అధ్యాపక బృందం లైబ్రేరియన్ ప్రసాద్ వర్మ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షులును కలిసిన సాజిద్ భాష

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: విజయవాడ ఆంధ్ర రత్న భవన్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశంలో మంగళవారం రైల్వే కోడూరు కు చెందిన స్టేట్ మైనార్టీ సెక్రటరీ షేక్ సాజిద్ బాష పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ను, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ చైర్మన్ దాదా గాంధీ గార్లను కలిశారు. పార్టీ బలోపేతంపై సుదీర్ఘంగా చర్చించారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సాయి శక్తుల కృషి చేస్తానని సాజిద్ భాష కాంగ్రెస్ పార్టీ స్టేట్ లీడర్లకు హామీ ఇచ్చారు.

ఆశావర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : ఏఐటీయుసి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ఆశా వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యలు పరిష్కరించి న్యాయం చేయాలని ఏఐటీయుసీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులు పోకూరు మురళి, ఏరియా కార్యదర్శి మాదిరాజు గంగాధర్ మంగళవారం అనంతరాజుపేట పిహెచ్ సి లో నోడల్ ఆఫీసర్ జయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులతో సమానంగా ఆశా కార్యకర్తలకు సెలవులు మంజూరు చేయాలన్నా రు. గౌరవేతనం కాకుండా కనీస వేతనం మంజూరు చేయాలన్నారు. గ్రామసచివాలయాలకు బదలాయింపు మానుకోవా లన్నారు.ఖాలీలను భర్తీ చేయాలన్నారు. ఆశా వర్కర్స్ నాయకురాలు రత్నమ్మ, రమాదేవి, యశోద తదితరులు నోడల్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై అలుపెరుగని పోరాటం

విశాలాంధ్ర- రామసముద్రం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం లో ఈపీఎఫ్ ఎప్పుడు ముందుం టుందని మండల విద్యాశాఖ అధికారిని హేమలత తెలిపారు మంగళవారం స్థానిక విద్యా వనరులు కేంద్రం వద్ద 2023 డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. .ఆవిష్కరణ అనంతరం రామసముద్రం మండల యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా సహాధ్యక్షురాలు కే హేమలత మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు మండల అధ్యక్షులు దివాకర్ రాష్ట్ర నాయకులు రవి ప్రకాష్ రామానుజులు శాంతకుమారి మధుబాబు సురేంద్రనాయక్ రామ్మూర్తి ,రమణ, గోపాల్ రాజశేఖర్, రవికుమార్, నారాయణస్వామి, సహదేవరెడ్డి మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర-నందలూరు : నందలూరు మండ లంలోని జిల్లా ఉర్దూ ఉన్నత పాఠశాల నందు మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నుండి విడుదల చేసిన ఎడ్యుకేషన్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమంలో నందలూరు వైస్ ఛైర్మన్ ఇబ్బు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా విద్యార్థులకు అన్ని విధాలు గా సహకారాలు అందించడం జరుగుతోందన్నారు. పదవ తరగతి ఫలితాల్లో మండల విద్యార్థులు జిల్లా స్థాయికి చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సీనియర్ నాయకులు అజీజ్ అహ్మద్, నందలూరు ఎంపీటీసీ సుభాన్, మాజీ కోఆప్షన్ నెంబర్ మున్వర్ భాష, హెడ్మాస్టర్ అంజాద్ అలీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాసేన రాజేష్‌పై దాడి అప్రజాస్వామికం : జనసేన

విశాలాంధ్ర- రాజంపేట : ప్రజాపక్షం వహిస్తూ గళం వినిపిస్తున్న మహాసేన రాజేష్ పై రాజమహేంద్ర వరం లో వైసిపి మూకలు ఆదివారం దాడి చేసి గాయపరచడం అప్రజాస్వామికమని రాజంపేట జనసేన నాయకులు అన్నారు. మంగళవారం రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆదేశాల మేరకు వారు విలేకరులు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ప్రజాసమస్యల పైన స్పందిస్తూ పాలనా వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించే రాజేష్ లాంటి వ్యక్తి పైన దాడి చేయడం అప్రజాస్వామికం, అనైతికమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కడప జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు కత్తి సుబ్బ రాయుడు, భాస్కర్ పంతులు, శంకరయ్య, వెంకటయ్య, ఆచారి, పోలిశెట్టి శ్రీనివాసులు, జనసేన వీర మహిళ జెడ్డా శిరీష పాల్గొన్నారు.

సావిత్రి బాయిపూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిట్వేలి : సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,చిట్వేల్ నందు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. మహిళా ఉపాధ్యాయులందరూ సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మహిళా ఉపాధ్యాయులు మంజు భార్గవి,అమ్ములు, నీలిమ కళావతి, సుహాసిని, కరీమునిషా ,ధనమయి, కరుణమ్మ, కుమారి, మంజుభార్గవి, విజయలక్ష్మి, ప్రసన్న లక్ష్మి,పద్మజ,సులోచన, శ్రీదేవి,సునీత, మాధవి దేవి, చెన్నూరు కృష్ణవేణి, గంగాదేవి పాల్గొన్నారు.

జ్ఞానదీపం వెలిగించిన త్యాగశీలి సావిత్రిబాయి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : దేశంలో తెలివి కబళించిన చోట జ్ఞానదీపం వెలిగిం చిన త్యాగశీలి సావిత్రిబాయి అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం సావిత్రిభాయి పూలే 192 వ జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యం అన్నారు. బారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే పూణేలో మొట్ట మొదటి సారిగా పాఠశాలను ప్రారంభించి అణగారిన కులాలకు విద్యను అందించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. సావిత్రిభాయి జయంతిని భారతదేశం ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటు న్నామన్నారు. అన్నయ్యజిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, ఉపసర్పంచ్ తోట శివసాయి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర యాదవ్, జిల్లా కో ఆప్షన్ నెంబర్ వైయస్ అన్వర్ భాష, ఎమ్మెల్యే పిఎస్ ఎంసి కృష్ణయ్య, మండల ప్రవీణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు సిహెచ్ రమేష్ బాబు, ఎంపిటిసి లు మల్లికార్జున, పందేటి జనార్ధన్ రాజు, రౌఫ్, ఆంజనేయులు, తొండం రాజేంద్ర, సింగమాల రాజగోపాల్, శ్రీరామ్ వినోద్,కొరముట్ల చంద్రశేఖర్, రాజంపేట డివిజన్ బిసి మానిటరింగ్ కమిటీ సభ్యులు బత్తల సుబ్రమణ్యం,యనమల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిభాయి పూలే జయంతి

విశాలాంధ్ర- పీలేరు: సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం ఉద్యమిద్దాం, నాటి సమాజం లో అసమా నతల రుపుకల్ప న కోసం,మహిళ హక్కుల కోసం విశేష కృషి చేసిన మహనీ యు రాలు సావిత్రిబాయి పూలే అన్నారు. సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా స్థానిక పీలేరు పట్టణంలో ప్రభుత్వ ఉన్నత (మెయిన్) స్కూల్ నందు చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి ఆర్ఎస్ యు రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రశాంత్ , మహిళ ఉపాధ్యాయురాళ్లు , ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు. అలాగే స్థానిక కోళ్ళఫారం నందు సావిత్రిబాయి పూలే 192 వ జయంతిని భారతీయ అంబేద్కర్ సేన పీలేరు నియోజకవర్గం అధ్యక్షులు యర్రబెల్లి మల్లికార్జున ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజాసంఘ నాయకులు మహిళతో కలిసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు, మాల మహారాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మహేష్ యాదవ్, రాష్ట్ర గిరిజన సమైక్య నియోజకవర్గ అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, దళిత నాయకులు గురునాథ భారతీయ అంబేద్కర్ సేన నాయకులు తంగేళ్ల నాగేంద్ర, కేశవ, భువన ప్రసాద్, గోవిందప్ప, మహిళలు ఎర్రబెల్లి రాధ, లీలావతి ,సుగుణమ్మ అంజమ్మ, శివ సరోజినీ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా అయ్యప్ప రెడ్డి కాలనీ జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు జరిగాయి. పాఠశాల సిబ్బంది సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్.జయమ్మ, బోధన సిబ్బంది ఝాన్సీ, మధులత, గ్లోరీ, సుధారాణి, జానం సుజాత, శ్రీ కళ, సౌజన్య, స్వర్ణలత, పి.విజయ కుమారి, స్వప్నలత, ఉమామహేశ్వరి, ప్రసన్నలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయిని సంపూర్ణమ్మ, బోధనేతర సిబ్బంది రికార్డ్ అసిస్టెంట్ అంజమ్మ, అటెండర్ రేష్మ, యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీలత, విద్యార్థినులు పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే

విశాలాంధ్ర- మదనపల్లి: చదువుల తల్లి సావిత్రీబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని, ఆమె 192వ జయంతి వేడుకల్లో వీసీకే మరియు బాస్ నాయకులు కొనియాడారు. విడుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) మరియు భారతీయ అంబేద్కర్ సేన (బాస్) సంయుక్తంగా, మంగళ వారం స్థానిక బాస్ కార్యాలయం నందు సావిత్రీబాయి పూలే 192 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా వీసీకే, బాస్ నాయకులు సావిత్రీబాయి చిత్రపటాన్ని పూలతో సత్కరించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమం లో బాస్ నాయకుడు నీరుగట్టి రమణ, వీసీకే నాయకుడు గిన్నెల మనోహర్ రెడ్డి , వీసీకే, బాస్ నాయకులు పెద్దపాలెం రవిశంకర్, సొన్నికంటి రెడ్డెప్ప, తెట్టు శ్రీనివాసులు, తలారి కృష్ణ, గెరివి మల్లేష్, యర్రంవారిపల్లి గంగాధర్, నర్సి, బురుజు రెడ్డిప్రసాద్, హైదర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర -రాజంపేట : రాజం పేట పట్టణ కేంద్రం లో ఈనెల 8వ తేదీన ఆదివారం తోట కళ్యాణ మండ పంలో శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణ మహోత్స వాన్ని ఉదయం 10 గంటలకు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతోందని మంగళవారం శ్రీ తిరుప్పావై భక్త సేవా సమితి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మహావిష్ణువుకు అత్యంత ప్రియమైన మాసము ధనుర్మాసం అన్నారు.శ్రీ గోదాదేవి కళ్యాణం చూడడం వల్ల తిరుప్పావై పారాయణం వినడం వల్ల ఈ మాసంలో ఆనంద చిత్తుడై ఉండే శ్రీ మహావిష్ణువు భక్తుల కోరికలు తీరుస్తారని,కుటుంబాలు సౌఖ్యంతో ఉంటాయన్నారు. ఈ కళ్యాణ మహోత్సవానికి అన్నమాచార్య సంకీర్తన నైవేద్యం ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు,గిన్నిస్ రికార్డు గ్రహీత కోటపాటి వెంకటేశ్వర్లచే సంకీర్తన నైవేద్యం కార్యక్రమం జరుగుతుందన్నారు.పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణ వైభోగాన్ని విజయవంతం చేయాలని కోరారు.కళ్యాణ మహోత్సవానికి ఉచితంగా పాసులు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా మధ్యాహ్నం భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం కలదు అన్నారు. వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 8897897875, 7032994384. సంప్రదించలన్నారు.

యువత పక్కదోవ పడకుండ జాగ్రత్త పడాలి

ఎస్ఈబి సీఐ గురుప్రసాద్

విశాలాంధ్ర-పీలేరు: యువత పక్కదోవ పడకుండ జాగ్రత్త పడాలని ఎస్ఈబి.సీఐ. గురుప్రసాద్ అన్నారు. జిల్లా సెబ్ అడిషనల్ ఎస్పీ రాజ్ కమల్ ఆదేశాల మేరకు పీలేరు లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మత్తు పదార్థాల వల్ల కలిగే అనారోగ్యాలు , వాటిని కలిగి ఉన్నా, అమ్మినా, కొనినా పోలీస్ వారు విధించే శిక్షలు వాటి వలన విద్యార్థులకు కలిగే అనార్తాలా గురించి అవగాహన కలిగించడం జరిగిందని తెలిపారు. మత్తు పదార్థాలా పైన ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల గురించి కూడా తెలిపామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి మాటలాడుతు మత్తు పదార్థాలుసేవించుట వలన యువత తమ,తమ జీవితాలను,బంగారు భవిష్యత్ నుకొని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంచి భవిష్యత్ పొందాలన్న అది యువత చేతుల్లోనే ఉందని ఆయన కితబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వై.వెంకట్ రెడ్డి,అధ్యాపకులు విద్యార్థులు హెడ్ కానిస్టేబుల్ రాఘవయ్య,కానిస్టేబుల్ లు సుధాకర్, సురేష్, గంగా మహేశ్వరి, జయభాను పాల్గొన్నారు.

ఆశాలకు సమవస్త్రాల పంపిణీ

విశాలాంధ్ర-పీలేరు: ప్రభుత్వం నిర్దేశించిన ప్రతి ఆరోగ్య కార్యక్రమము పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, వాళ్లకు లబ్ధి చేకూరేలా చూడాల్సిన బాధ్యత ఆశా కార్యకర్తలదని గర్నిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యామల పేర్కొన్నారు. ఆశా కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణ సేవలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నియంత్రణ, కుటుంబ వైద్యుల విధానం తదితర విషయాలపై ప్రజలను చైతన్య పరచడంతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను 100 శాతం సాధించేందుకు కృషి చేయాలన్నారు. "కిల్కారి" పేరుతో కేంద్ర ప్రభుత్వం గర్భవతుల మరియు తల్లులకు ఐ.వి.ఆర్.యస్. విధానంలో ఆడియో కాల్స్ ద్వారా వారి ఆరోగ్య సంరక్షణ గురించి తెలియజేసే ఏర్పాటు చేశారని, దీనిపై తల్లులకి, గర్భవతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆషా కార్యకర్తల విజ్ఞానము మరియు నైపుణ్య స్థాయిలను పెంచేందుకు మొబైల్ అకాడమీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఆశా కార్యకర్త మొబైల్ అకాడమీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం ఆషా కార్యకర్తలకు సమవస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ రేష్మ, సామాజిక ఆరోగ్య అధికారిణి భాగ్యలక్ష్మి, ఆరోగ్య విస్తరణ అధికారులు కృష్ణమ్మ, కృష్ణయ్య, పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, ఆరోగ్య పర్యవేక్షకులు పురుషోత్తం, చెన్నమ్మ, కార్యాలయ సిబ్బంది గిరిధర్ రెడ్డి, సి.హెచ్.వోలు, ఆరోగ్య సహాయకులు వెంకటరమణ, ఆరోగ్య, ఆషా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

రమేష్ రెడ్డి తో జగన్ రాజు భేటీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి తో రాజంపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు చామర్తి జగన్ మోహన్ రాజు మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డిని సన్మానించి టీటీడీ డైరీ అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురి సమావేశంలో పార్టీ స్థితిగతులపై పలు అంశాల పట్ల సుదీర్ఘంగా చర్చించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందని, త్వరలోనే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాల బాదుడుకు అన్ని సామాజిక వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. టీడీపీ చేపట్టిన బాదుడే బాదుడు, ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ దుష్ట చర్యలు బట్టబయలు అవుతున్నాయని తెలిపారు.దౌర్జన్యాలు,భూ ఆక్రమణలు,ఇసుక మాఫియా లాంటి దందాలు ఈ ప్రభుత్వంలో పుట్టుకొచ్చాయన్నారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన పింఛన్ల కోత తో పింఛన్ దారులు ప్రభుత్వ చేష్టలపై దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. ప్రజలకు సమాధానాలు చెప్పే స్థితిలో ప్రభుత్వం, వైసీపీ నాయకులు లేరన్నారు. రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో టిడిపి అఖండ మెజారిటీ తో విజయం సాధించి చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని, ప్రజల కష్టాలు తీరడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి మళ్ళీ పరుగులు తీస్తుందన్నారు. ప్రజలు కూడా అదే కోరుకుం టున్నారన్నారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయం పాటించి పార్టీని విజయ పథంలో నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో పూలే జయంతి

విశాలాంధ్ర-గాలివీడు : మహిళా చైతన్యం,నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీ యురాలు సావిత్రీబాయి పూలే అని సీపీఐ మండల కార్యదర్శి నచ్చు భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఆశ కార్యకర్తలతో కలసి సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆడపిల్లల చదువు కోసం నిరంతరం పాటుబడిన చైతన్యమూర్తి, సమాజంలో రుగ్మతలు రూపు మాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.ఆమె జయంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. అనంతరం ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,గౌరవ వేతనం కాకుండా కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని,పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి,దీపక్, ఆశ కార్యకర్తలు నిర్మల, రమణమ్మ, ఇంద్రాణి,మాధవి, లక్ష్మీదేవి,తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు మెడికల్ ఉద్యోగులతో సమానంగా లీవులు మంజూరు చేయాలి

విశాలాంధ్ర -మదనపల్లి: ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి అని మంగళవారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గర్భవతులకు, బాలింతలకు, పసిపిల్లలకు ప్రజలకు అని నిత్యం సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు మెడికల్ ఉద్యోగులతో సమానంగా లీవులు మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా డే సందర్భంగా కోసువారిపల్లి లో ఆశా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి అనంతరం నోడల్ ఆఫీసర్ సుమలత కు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి సచివాలయ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిందని,అదే మారీగ ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులతో సమానంగా ఆశా కార్యకర్తలకు లీవులు మంజూరు చేయాలని కోరారు. ఏఎన్ఎమ్స్ యాప్ లో ఉండే సర్వేలు ఆశాల దగ్గర బలవంతం సర్వేలు చేయించడం మానుకోవాలని కోరారు.లెప్రసీ సర్వే ఆశాలు చేస్తున్నా సర్వేకు ఇచ్చే డబ్బులు మాత్రం ఆశాలకు ఇవ్వడంలేదన్నారు. ఆశాలకు పనిభారం తగ్గించాలని, ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు ఇచ్చే గౌరవం వేతనం పదివేల రూపాయలు ఒకే సారి ఇవ్వాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రెడ్డప్ప, ఆశా కార్యకర్తలు రెడ్డమ్మ,గీత,భార్గవి పాల్గొన్నారు.

పీలేరు ఆర్టీసీ బస్టాండులో.. అంతా నరకమే.!

- మరుగుదొడ్ల వ్యర్థాలతో రాజీ పడుతున్న ఆర్టీసీ అధికారులు
- చట్టవ్యతిరేక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న పీలేరు ఆర్టీసీ డిపో
- బస్టాండు ప్రాంగణంలో ఎక్కడ చూసినా దుర్గంధం, మరుగుదొడ్ల వ్యర్థాలే
- నా చేతిలో ఏమీ లేదు అంటున్న డిపో మేనేజర్ బండ్ల కుమార్

విశాలాంధ్ర-పీలేరు: ఎక్కడ చూసినా మరుగుదొడ్ల వ్యర్థాలు దుర్గంధంతో పీలేరు ఆర్టీసీ బస్టాండు ప్రాంగణం నరకం చూపిస్తుందని ప్రయాణికులు స్థానిక వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఉన్న డిపో మేనేజర్ బండ్ల కుమార్ మరుగుదొడ్ల వ్యర్థాలతో పారిశుద్ధ్య లోపాలతో అక్రమ వ్యాపారాలతో అసాంఘిక కార్యకలాపాలతో రాజీ పోవడమే కాకుండా ప్రోత్సహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉంటే ఇటీవల ఆర్టీసీ బస్టాండు బస్సులు లోనికి వెలుపలకి వెళ్లే ముఖద్వారాలు శిథిలమై సమస్యలు తలెత్తాయి. తమ పరిధిలో లేదంటూ ఆర్టీసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. దీంతో పీలేరు సర్పంచ్ స్పందించి బస్సులు వెలుపలకు వెళ్లే మార్గాన్ని పంచాయతీ నిధులతో నిర్మించి దారిని పూర్వస్థితికి తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే దశాబ్దాల తరబడి పీలేరు ఆర్టీసీ బస్టాండు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది అనడానికి చినుకు పడిందంటే చెరువును తలపించే దృశ్యాలే సాక్షాలుగా నిలుస్తున్నాయి. ఇదంతా ఒక ఎత్తైతే పీలేరు బస్టాండ్ లో పురుషులకు మూడు మరుగుదొడ్ల గదులు మాత్రమే ఉన్నాయి. ఈ మూడింటిలోనూ సక్రమంగా ఉన్నది ఒకటి మాత్రమే. అందులోనూ నీటి సరఫరా లేదు. రుసుము మాత్రం రూ.10 లు ముక్కు పిండి మరియు వసూలు చేస్తున్నారు. మహిళలకు అయితే చెప్పనక్కర్లేదు. మూత్ర విసర్జన కే రూ.10 లు ఇస్తేనే అనుమతిస్తారు. ప్రతిరోజు వేలాదిగా రాకపోకలు సాగితే ప్రయాణికులకు సరిపడే ప్రజా మరుగుదొడ్లు లేకపోవడం ఉన్న చాలీచాలని మరుగుదొడ్లతో వెలువడే వ్యర్థాలు తొట్టెలు నిండి రోడ్లపై ప్రవహిస్తోంది. ప్రయాణికులు బస్సు దిగు స్థలము వద్ద మరుగుదొడ్ల నుండి వెలువడే వ్యర్థాలు బస్సు దిగే ప్రయాణికులకు నరకాన్ని చూపిస్తున్నాయని బస్సు దిగి ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై ఇటీవల ఆర్టిసి డిపో మేనేజర్ బండ్ల కుమార్ ను ప్రశ్నించగా నన్నేం చేయమంటారు నా చేతిలో ఏమీ లేదు మీరు మరోలా అనుకోకండి అంటూ సమాధానం ఇవ్వడం కొసమెరుపు. పీలేరు ఆర్టీసీ డిపో కేంద్రంగా ప్రజా రవాణా సంస్థ డైరెక్టర్ కార్యాలయం ఉన్న బస్టాండు ప్రాంగణమే ఇలా ఉంటే ఎలా అంటూ ప్రయాణికులు, అధికార పార్టీ అభిమానుల విమర్శిస్తున్నారు.

ఐసిఐసిఐ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- సుంకరానిచెరువు పునః నిర్మాణ పనులను పరిశీలించిన మైనర్ ఇరిగేషన్ ఎస్ ఈ కృష్ణమూర్తి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఐసిఐసిఐ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మైనర్ ఇరిగేషన్ ఎస్ ఈ కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం ఐసిఐసిఐ ఫౌండేషన్ నిధులతో రాయచోటి నియోజక వర్గం సంబేపల్లె మండలం నాగిరెడ్డిగారిపల్లె గ్రామంలో చేపట్టిన సుంకరానిచెరువు పునః నిర్మాణ పనులను ఎస్ ఈ కృష్ణమూర్తి పరిశీలించి తగు సూచనలు సలహాలు అందచేశారు.ఈ సందర్భంగా ఎస్ ఈ కృష్ణమూర్తి మాట్లాడుతూ నాగిరెడ్డిగారిపల్లె రైతుల సంక్షేమం దృష్ట్యా సుంకరాని చెరువు పునః నిర్మాణానికి ఐ సి ఐ సి ఐ ఫౌండేషన్ శ్రీకారం చుట్టడం గొప్పవిషయ మన్నారు. నిర్మాణపు పనుల పూర్తితో నీరు చేరితే భూగర్భ జలాలు పెరిగి రైతుల పంటల సాగుకు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు.ఈ ప్రాంత రైతులకు వరంలా ఐసిఐసిఐ ఫౌండేషన్ ఉపయోగ పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జెఈ గోవర్ధన్, ఐసిఐసిఐ ఫౌండేషన్ అభివృద్ధి అధికారి రాజేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

విశాలాంధ్ర-గాలివీడు: విద్యా ర్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలని అన్న మయ్య జిల్లా సాంఘీక సంక్షేమ సాధికారిక అధికారి డి.జాకీర్ హుస్సేన్ పేర్కొన్నా రు.మంగళవారం మండలం లోని నూలివీడు గ్రామం ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.వంటగదిలో కలియ తిరుగుతూ భోజనం నాణ్యతను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలసి సహపంక్తి భోజనం చేశారు.పదవతరగతి విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు,వసతి గృహ అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు వి.రవిబాబు,ఇ. రవీంద్ర నాయక్,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: స్థానిక మాసాపేట శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రముఖ సంఘసంస్కర్త సావిత్రి బాయ్ పూలే జయంతి వేడుకలను ఆమె చిత్రపటానికి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలే భారతదేశం గర్వించదగిన మహిళని ,మూఢ నమ్మకాలను కాదని స్త్రీల కోసం పురుషులతో సమానంగా విద్యా వకాశాలు హక్కుల కోసం విశేష కృషి చేశారని తెలియజేశారు. దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలు గా కీర్తి గడించి రచయితగా, సామాజిక స్పృహ కోసం ఎన్నో కవితలు, రచనలు చేశారని కుల మరియు లింగ వివక్ష పై అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. ఇప్పటికీ మహారాష్ట్రలో సావిత్రి బాయ్ పూలే జయంతిని మహిళల పాఠశాలలో బాలికా దివస్ గా నిర్వహి స్తున్నారని, సమాజ సేవ కోసం తన భర్త అడుగుజాడల్లో నడిచి ఎన్నో విద్యాసంస్థలను నెలకొల్పి విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మంగళవారం మోడల్ స్కూల్లో మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి అందరకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కండక్టర్ నుంచి కలెక్టర్ వరకు అన్ని రంగాలలో మహిళలు పెద్దపీట వేస్తున్నారని ఎంతోమంది న్యాయ, పోలీసు శాఖల్లో గొప్ప కీర్తి ప్రతిష్టలు సంపాదించుకుంటున్నారన్నారు. అప్పటి మొదటి మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ భారతదేశానికి ఎన్నో సేవలు అందించారని ప్రస్తుతం రాష్ట్రపతి ముర్మా ద్రౌపతి కింది నుంచి పై స్థాయికి ఎదిగారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, మహిళా అధ్యాపకులు జమ్రుద్ బేగం, సుజాత, శ్రీ కల విజయ, శివ శంకర్ రెడ్డి, నిత్య పూజయ్య, సుధాకర్, శ్రీనివాసులు ,ఆసిఫా బేగం ,సుమియా, ప్రసాదు, భారతి ,మురళి నాయక్, అరుణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

7020 మంది లబ్దిదారులకు కొత్త పింఛన్లు

- కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో వైఎస్సార్ పింఛను కానుక కింద 7020 మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు మంజూరు చేశారని కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. మంగళవారం రాజ మహేంద్ర వరం లో ఏర్పాటు చేసిన బహిరంగ సభనందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ పింఛను కానుక కింద 62 లక్షల మంది లబ్ధిదారులకు రూ.1,786.41 కోట్ల రూపాయలు నేరుగా నగదు పంపిణీ చేసే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో లైవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, డిఆర్ఓ సత్యనారాయణ, డిఆర్ డి ఎ పిడి సత్యనారాయణ, తదితరులు వీక్షించే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ మాట్లాడుతూ.... అన్నమయ్య జిల్లాలో వైఎస్సార్ పింఛను కానుక కింద 7020 మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు మంజూరు చేశారన్నారు. జిల్లాలో మొత్తం పింఛన్దారులు 218101 మంది కి గాను 6.51 కోట్ల రూపాయలు పింఛన్ లు ఇవ్వడం జరుగుతుందన్నారు. సామాజిక భద్రత పింఛన్ దారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతన సంవత్సర కానుకగా పింఛన్ పెంచారన్నారు. ఇప్పటి వరకూ రూ.2,500 తీసుకుంటున్న పింఛన్ జనవరి 2023 నుంచి రూ.2,750 అందిస్తున్నారన్నారు. అనంతరం కలెక్టర్ పింఛన్దారులకు పింఛన్ మంజూరు పత్రాలు అందజేశారు.

సచివాలయులు దేవాలయాలు: సర్పంచ్

విశాలాంధ్ర-పీలేరు: సచివాలయులు దేవాల యాలని పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా అన్నారు. ఈ సందర్భంగా పీలేరు లోని సచివాలయం -1 సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సామాన్యులు తమకు కావలసిన ధ్రువ పత్రాలు తీసుకోవాలన్నా తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే వారిని,ప్రజల కష్టాలు పడకూడదన్న ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్. జగన్మోహనరెడ్డి ప్రజల ఇండ్ల వద్దకే వైస్సార్సీపీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించుటకు వాలింటర్ వ్యవస్థ,, సచివాలయులు పెట్టారని,దింతో పక్కరాష్ట్రలు కూడ ఏపీలో సుపరి పాలన అందిస్తున్న వైసీపీని చూసి వారు కూడ తమ,తమ రాష్ట్రలలో ఏర్పాట్లు చేసుకు నేదుంకు ప్రయత్నాలు చేస్తున్నాయని సర్పంచ్ పేర్కొన్నారు. అందుకే సచివాలయులు దేవాలయాలని తెలిపారు.

అర్హులైన అందరికీ పింఛన్ మంజూరు చేయాలి

- సిపిఐ ఆధ్వర్యంలో నిరసన

విశాలాంధ్ర- మదనపల్లి: పెన్షన్ పెంచు తామని పెన్షన్ దారులను తొలగి స్తున్నారని, రాష్ట్ర వ్యాప్తగా తొలగించిన పెన్షన్లను యధావిదం గా ఇవ్వాలని సిపిఐ మదనపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిష్టప్ప పట్టణ సిపిఐ కార్యదర్శి మురళి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులకు వితంతువుల వృద్ధులకు అందిస్తున్న పెన్షన్ వివిధ కారణాలతో రద్దు పరచడం దారుణమని తక్షణమే వాటిని తిరిగి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మహేష్ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నాటి సమాజంలో అసమానతల రుపుకల్పన కోసం,మహిళ హక్కుల కోసం విశేష కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆర్ ఎస్ యు జిల్లా కార్యదర్శి చంద్రకాంత్ అన్నారు.సావిత్రి భాయ్ పూలే జయంతి సందర్భంగా స్థానిక రాయచోటి పట్టణంలోని కేంద్రం లో మోడల్ లో స్కూల్ నందు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్య కోసం సావిత్రి బాయ్ పూలే గారు నిర్విరామ కృషి చేశారు అన్నారు.నేడు మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అన్నారు.అనుకున్న లక్ష్యాలను విద్యార్థినిలు సాధించాలంటే పట్టుదల,శ్రమ ఉండాలని అన్నారు. విద్యార్థినిలు సావిత్రి భాయి పూలే ఆదర్శాలను తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు నాయకులు పాల్గొన్నారు.

స్త్రీల చదువుల దాత సావిత్రిబాయి పూలే

ఘనంగా 192 వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- సుండుపల్లి : చదువుల దాత మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్ర పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో దళిత ప్రజా సంఘాలు బీసీ నాయకుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి మహిళ చదువుకోవాలన్న ఉద్దేశంతో ఆమె మొదటి ఉపాధ్యాయురాలుగా అడుగుపెట్టి స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళగా నిలిచారని పేర్కొన్నారు. అనంతరం ఎంఈఓ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ కులమత బేధాలుకు అతీతంగా సమాజంలో స్త్రీలకు చదువుకునేందుకు అవకాశం కల్పించిన మహాతల్లి సావిత్రిబాయి పూలే అన్నారు. అనంతరం రాష్ట్ర బహుజన సోషలిస్ట్ పార్టీ నాయకుడు ఎస్సీ ఎస్టీ బడుగు బలహీనవర్గాల నాయకుడు నాగేంద్ర మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా మహిళలందరూ చదువుకొని అన్ని రంగాల్లో రాణించాలని ఉపాధ్యాయునిగా మహిళలకు సేవలు అందించి చదువు నేర్పించిన మహా గురువు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. అనంతం జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు పచ్చి పెట్టారు. ఈ కార్యక్రమంలో సుండుపల్లె ప్రభుత్వ అధికారి సునీల్ కుమార్ నాయక్, మాజీ ఎంపీపీ ఎంకెఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శైలజ, బీసీ సంఘం నాయకులు రమేష్, ఆచారి వెంకటేష్, జనసేన నాయకులు వీర మహిళ రెడ్డి రాణి, రాజా, రామ శ్రీనివాసులు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మహాదేవ, ఎంఎస్పి నాయకుడు నాగరాజ, పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం పెన్షన్లు ఇస్తుంది.. కానీ తీయదు

మండల మాజీ ఉపాధ్యక్షులు రమేష్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు: వైసీపీ ప్రభుత్వం రెండింతలు పెన్షన్లు పెంచింది కానీ తగ్గించలేదని మాజీ మండల ఉపాధ్యక్షుడు కూర్మయ్య రమేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అరవీడు గ్రామ సచివాలయం పరిధిలో కొత్తగా మంజూరైన పెన్షన్లను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పైన ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపనల్లో వాస్తవం లేదనడానికి నిదర్శనం జనవరి నెలలో ప్రతీ గ్రామానికి కొత్త పెన్షన్లు మంజూరవ్వడమే అన్నారు.గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు ఇష్టానుసారంగా పెన్షన్లు మంజూరు చేశారు కాబట్టే పింఛన్లకు అర్హులైన వారికి మాత్రమే అందేలా ప్రస్తుత ప్రభుత్వం కొన్ని విధివిధానాలను తీసుకొచ్చిందని గుర్తుకుచేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ తో పాటు అన్ని సంక్షేమ పథకాలు అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం అని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ నిజాం వలి, అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ యం.భరత్ కుమార్ రెడ్డి, యం.శ్రీనువాసులు రెడ్డి పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెస్ రాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: ఎన్నో సంవత్సరాలుగా గర్భవతులకు, బాలింతలకు, పసిపిల్లలకు ప్రజలకు అని నిత్యం సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు మెడికల్ ఉద్యోగులతో సమానంగా లీవులు మంజూరు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెస్ రాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా డే సందర్భంగా రాజంపేట టౌన్ పిపి యూనిట్ లో ఆశా కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెస్ రాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి సచివాలయ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిందని,అదే మారీగ ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న ఇతర ఉద్యోగులతో సమానంగా ఆశా కార్యకర్తలకు లీవులు మంజూరు చేయాలని కోరారు. ఏఎన్ఎమ్స్ యాప్ లో ఉండే సర్వేలు ఆశాల దగ్గర బలవంతం సర్వేలు చేయించడం మానుకోవాలని కోరారు.లెప్రసీ సర్వే ఆశాలు చేస్తున్నా సర్వేకు ఇచ్చే డబ్బులు మాత్రం ఆశాలకు ఇవ్వడంలేదన్నారు.ఆశాలకు పనిభారం తగ్గించాలని, ఖాళీగా ఉన్న ఆశా కార్యకర్తల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు ఇచ్చే గౌరవం వేతనం పదివేల రూపాయలు ఒకే సారి ఇవ్వాలని, రాజకీయ వేధింపులు మానుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సికిందర్ ఏఐటియు సి నాయకులు నాగేశ్వరావు , ఆశా కార్యకర్తలు లలిత కుమారి. రెడ్డమ్మ, శృతి, వెంకటసుబ్బమ్మ. రాములు తదితరులు పాల్గొన్నారు.